# జోషీ నక్కవినయాలు

బొంబాయిరాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీ యస్. కె. పాటిల్‌గారు అరియలూరులో 17 తేది జరిగిన తమిళనాడుకాంగ్రెస్ సమావేశమునకు అధ్యక్షతవహించుటకై బయలుదేరివెళ్లుచున్న సందర్భంలో, మద్రాసునందు మా ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్‌వ్యూలో తెలియజేసిన విషయాలు కొన్నింటిని ప్రకటించుచున్నాము.

"కమ్యూనిస్టులు కాంగ్రెసు" అను కరపత్రముపై తమ అభిప్రాయమును స్పష్టంగా తెల్పిన మీదట, కమ్యూనిస్టులు కాంగ్రెసువిద్రోహులుగాబయటపడ్డారనీ, అలాంటివారికి కాంగ్రెస్‌లో తావులేదనీ, యీనాటివారి నక్కవినయాలకు కాంగ్రెసువాదులెవ్వరూ మోసపోరాదనీ తెల్పారు. 'కమ్యూనిస్టులు — కాంగ్రెస్' కరపత్రమునకు తగిన జవాబును, త్వరలో అచ్చువేయించుతామని కూడ తెల్పారు.

—మా ప్రత్యేకవిలేఖరి.

## నేరస్థుని హృదయం.

"తమ పార్టీ బ్రదుకుతెరువుకు పాకులాడేయువకుల సమావేశ గోరఖ్‌లో ఆ కరపత్రంవుంది. అందు ప్రకటించిన అర్గ్యుమెంట్లన్నీ, తాము అనుసరించిన కార్యవిధానము విషయమై నేరము నంగీకరించు నేరస్థుని హృదయమును ప్రకటిస్తున్నవి.

కమ్యూనిస్టులజాతీయత, దేశభక్తి రెండువిధము లైనవి. అందు ప్రప్రథమమైనది సోవియట్ యూనియన్ భక్తి. ఆపిమ్మటనే వారికి భారతదేశభక్తి.

సోవియట్, భారతదేశాల భవిష్యత్తులలో ఏదోఒకటి నిర్ణయించుకోవలసిన పరిస్థితివచ్చినప్పుడు సోవియట్ భక్తికే వారు ప్రాధాన్యత నిస్తారు. ఇలాంటివారి దేశభక్తిపై స్వాతంత్ర్య సంపాదనకు నేను ఆధారపడను. మా రాష్ట్రంలో వీరిమీద క్రమశిక్షణ చర్య గైకొన్నాము. కాంగ్రెసులో ఎన్నికపదవులందుంటూ కాంగ్రెస్ అధికార నిర్ణయాలకు ప్రతికూలంగా ఆచరించుకొన్న కమ్యూనిస్టుపార్టీ సభ్యులందరినీ కాంగ్రెస్‌నుంచి తరిమివేశాం.

ఈనాటికి కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ అను కోర్టు యెదుట, వారి జడ్జిమెంటుకై నిలబడతానను అనుతాపమును జోషీ ప్రకటించుచున్నందుకు ఎంతో సంతోషం. ఈ తెలివి మొదటినుంచి వున్నట్లయితే యిన్నినాళ్లనుంచి కాంగ్రెసుదళాన్ని పీడించ వేయుటకు వారిపార్టీ చేసిన అనేకద్రోహ చర్యలు జరిగేవి కావు. అసలిదంతా నక్కవినయమేసుమా!"

—యస్. కె. పాటిల్.

## సోవియట్ దాస్యము

—///—

"సోవియట్ మిత్రమండలి, భారతదేశ భక్తికి ప్రాధాన్యతయిస్తూ, దాని ఆశయం యిపుడు దానిలో అధికారము కల్గియున్న కమ్యూనిస్టులుచెప్పే రష్యా దేశభక్తిమాత్రం గాకుండా వుండేట్లయితే, కాంగ్రెస్ వాదులు సోవియట్ మిత్రమండలియందు చేరవచ్చును. నామట్టుకు నేను యీనాటి దాస్యచిత్త ప్రవృత్తిగల సోవియట్ మిత్రమండలిలో చేరను. కాంగ్రెసువాదులు అందు చేరుటను ఆమోదించను" అని మా ప్రత్యేక ప్రతినిధి శ్రీ యస్. కె. పాటిల్ గారిని మద్రాసులో సందర్శించి సోవియట్ మిత్రమండలిపట్ల కాంగ్రెస్ వైఖరిని గురించి అడుగగా తెలిపారు. 'అది సోవియట్ మిత్రమండలిగా గాక సోవియట్ దాస్యమండలిగ నేడువుంది. కాబట్టి అది మనకు తగదు' అనిగూడ వారన్నారు.

# జయప్రకాశ్

—మహాత్మాగాంధి

భారతదేశాన్ని మిత్రదేశంగాగానీ, సమాన భాగస్వామిగాగానీ ప్రభుత్వం చూడనేలేదు. అలా చూడాలన్న వారందరినీ మూసేశారు. కొందరిని ఉపద్రవకరమగు దొంగలు, దోపిడిగాండ్రను చూచినట్లు చూచి, వేటాడారు. జయప్రకాశ్‌ను, ఆయనలాంటి వారిని మనసులోవుంచుకొని యీ మాట అంటున్నా. ఆయన దాగియున్న ప్రదేశమును తెలియజేయు ఇన్‌ఫార్మెంటుకు 5000 రూపాయలు బహుమానం యిస్తామని. యిది తర్వాత 10 వేలుగా పెంచారు. ప్రకటనచేశారు. కావాలని జయప్రకాశ్ నాకాయనను నిదర్శనంగా తీసుకున్నా. యెందుకంటే ఆయన చెప్పినట్లు ఎన్నో ప్రధాన సూత్రములలో, ఆయన నాతో ఏకీభవించరు. మా యభిప్రాయభేదాలు ఎంత గొప్పవయినాకావచ్చు. కాని దేశంకొరకు ఆయనచేసిన సర్వత్యాగములు, మొక్కవోని ఆయన ధైర్యసాహసములు చూడలేనంత గ్రుడ్డివాడినిగా నాఅభిప్రాయభేదాలు చేయలేవు. ప్రభుత్వ కరపత్రమునకు అనుబంధంగా ప్రకటించిన ఆయనగారి 'మానిఫెస్టో' చదివాను. అందు ఆయన వెలువరించిన కొన్ని అభిప్రాయములతో నేను ఏకీభవించలేకపోయినా, ప్రజ్వరిల్లుతున్న దేశభక్తిని, విదేశీ దాస్యముపట్ల అసహనమును మాత్రమే అది చాటుతున్నది. దీనికి యే దేశమైనా గర్వపడాలె.

('అల్లరులకు కాంగ్రెసుబాధ్యత' అను ప్రభుత్వ కరపత్రమునకు 1943 జూలై 15 తేదిన గాంధిజీ యిచ్చిన జవాబులోనుండి).

—

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదక సంఘ సమావేశం 24 తేది సాయంత్రం మద్రాసులో ఆంధ్రపత్రికా కార్యాలయమందు జరుగును.

## నోరు మూత

—:○:—

కాంగ్రెస్ ఎన్నటికీ, జయప్రకాశ్‌నారాయణను గానీ, పోషరిస్తులనుగానీ జాతీయ విద్రోహులు, నమ్మకద్రోహులు, జపాన్ అనుకూలురు, పంచమాంగదళం అని నిందించదు. "యెట్లా దుమ్మెత్తిపోయడం" అనే విషయంమాత్రమే తెల్పిన ఒబర్లపోగుల నోళ్లను జయప్రకాశ్ నారాయణకు గాంధిజీ ఇచ్చిన యోగక్షేమం మూయించాయి.

—Forum.

## నిరసన సభలు

"జయప్రకాశ్ నారాయణ్‌ను ఇంకా నిర్బంధమందుంచిన ప్రభుత్వచర్యను గర్హిస్తూ. పగసాధించుకొను ద్రోహతలంపుతో ప్రభుత్వం ఆయనను జైలులో కష్టపెట్టుట బ్రిటిష్ - భారతదేశాలమధ్య సంబంధములు శాశ్వతంగా చెడిపోవులకే దారితీయునని హెచ్చరిస్తూ." దేశమంతటా యీ నెల 15 తేది జయప్రకాశ్ దే సభలు జరిగాయి. విద్యార్థికాంగ్రెస్ యాజమాన్యమున మద్రాసులో గోఖలేహాలులో శ్రీ సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో ఆచార్యరంగా, మేయర్ రాధాకృష్ణపిళ్లె, యస్. కె. పాటిల్, ద్రవ్యం ప్రభృతులు మాట్లాడారు.

నెల్లూరులో విద్యార్థి కాంగ్రెస్ ఆఫీసులో శ్రీ వి. యల్. సుందరరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులుచిపులుల వెంకటేశ్వర్లు, ఎస్. వి. రమణారెడ్డి, దేవదానం, చంద్రశేఖరం, శ్రీ రామమూర్తి, గోపుర్ధన, మూర్తి, రమణారెడ్డిగారలు మాట్లాడారు. చాపట్లలోగూడా సభ జరిగింది.

## 5 వ గుంటూరుమండల ఆంధ్రమహాసభ

5 వ గుంటూరుమండల ఆంధ్రమహాసభ పత్రెనపల్లిలో శ్రీ శరభయ్యగుప్తగారి హైస్కూలు ఆవరణలో డిసెంబరు 23, 24 తారీఖులలో (శని, ఆది వారములు) సమావేశమగును.

అధ్యక్షులు శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు, ప్రారంభకులు పుయ్యూరు కుమారరాజా.


# త్వరలో విడుదల కాబోవుచున్నది ★

చలనచిత్ర నిర్మాణమున ప్రఖ్యాతి గాంచిన
జెమిని స్టూడియోలో తయారైనది

★

— తారాగణము: —

కన్నాంబ, పుష్పవల్లి, కోటిరత్నం, శేషమాంబ, అద్దంకి,
సి. యస్. ఆర్, బందా, పారుపల్లి సోదరులు, రఘురామయ్య,
ఆరణి, మొదలగు ప్రసిద్ధాంధ్రనటులు

★

పానుగంటివారి నాటకమునసుసరించి
వ్రాయబడినది




**Distributors for Andhra, Ceded and Nizams:**

**CHAMRIA TALKIE DISTRIBUTORS,**

*MADRAS* *BEZWADA* *SECUNDERABAD* *GUNTAKAL*

*For Mysore and Tamilnad:* Narasu Pictures Circuit, Madras.

# జమీందారీ పెత్తనం పోవాలి.

## అధికాహారోత్పత్తి జయప్రదంగా సాగాలంటే యుద్ధకాలంలో జమీందారీలన్నింటినీ కలెక్టర్ల పరిపాలనక్రింద వుంచాలి

### ఆచార్యరంగాగారి అధ్యక్షతన మోపూరులో జరిగిన వెంకటగిరి తాలూకా జమీన్ రైతుమహాసభ నిర్ణయాలు

—మా ప్రత్యేక విలేఖరి

**12** సం॥లకు తర్వాత తిరుగా మోపూరులో బ్రంహాండమైన జమీన్ రైతు మహాసభ జరిగింది. ఆనాడు నాయకత్వంవహించిన కానరం వెంమరెడ్డి రూపం అంతర్ధానమైనా, ఆతని కుమారుడు, బండి నర్సారెడ్డి మున్నగు రైతుల కార్యదక్షకత్వంతో ఎంతో విజయవంతంగా జరిగింది. ఆదే మహోద్య మాల్లోవుండే రహస్యం, నాయకులు, కార్యనిర్వాహకులు ఆనాటికానాడు కనిపించి, వారు మరుగుబడి పోయినా, ఉద్యమమేమో చిరస్థాయిగావుండి విజయ యాత్ర చేస్తుందనేదానికి యీనిదర్శనం చాలును.

### వెనకటిసభ

వెనుక 3—10—31 తేదిన యిక్కడ రైతు సమావేశం జరిగింది. ఎస్టేటువారు ప్రబల ఆటంకాలు కల్పించ యత్నించినా అవన్నీ దూదిపింజలకంటే తేలిగ్గా గాలిలో ఉఫమని యెగిరిపోయినవి. ఆనాడు ఆటంకాలు కల్పించ నాయకత్వం వహించిన సి. గోపాలుగారి ఉద్యోగం ఎప్పుడో దింక గొట్టింది. రామన్న ఉద్యోగం పేరుకున్నా అధికారంమాత్రం 'కర్రిమింగిన వెలగపండు' మాదిరి కాలగర్భంలో విలీనమైపోయింది. అంటే "మూర్ఖుల్ల భోగాలన్ని నమ్మి మూతిమీసాలు గొరిగించవద్ద"ని గుణపాఠం అన్నమాట. ఎన్ని ప్రబల ఆటంకములు కల్పించినా సాయుధులైన రిజర్వు పోలీసుదళం, తదధికారులు పీఠాపనంవేసి కూర్చుని భయకంపితులజేసినా, దివాణం తాలూకు మంది, మార్బలం "నన్నడ్డులై బహు కష్టపమేతురైరి" అనిన చు ట్టు కు న్నా. 60 మంది రౌడీలైన అరవ మాలలను సభ జరగకుండా గల్లాచేయమనిపంపినా, నాటి సభమాత్రం ప్రశాంతంగా, ఏకాకుడులేకుండాదిగ్విజయంగాజరిగి పోయింది.

### ఈనాటిసభ

ఈనాటిసభ ఆ లా టి ఆటంకాలు ఏమీ లేకుండా నిర్విఘ్నంగా, విజయప్రదంగా జరిగి పోయింది.

సభకు రెండు మూడు వేలమంది రైతాంగం వచ్చింది. నెల్లూరు నుండి కాంగ్రేసు నాయకులు బొమ్మా శేషురెడ్డిగారు, సూలూరుపేటనుండి జిల్లా జ. రై. సంఘాధ్యక్షులు బద్దెపూడి పేరారెడ్డిగారు మున్నగు ప్రముఖులు విచ్చేసిరి. మొన్ననే జైలు నుండి విడుదలైన బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు జ్వరంవల్ల రాలేకపోయిరి. వెంకటగిరినుండి యిద్దరు మొగ కాన్రేడ్సుమాత్రం వచ్చిరి. సభకు అనుమతిలేనందున వెళ్లిపోయిరి. రాజాగారి ప్రధాన వుద్యోగి రివిన్యూ ఆఫీసరుగారైన రామవుడునాయుడుగారు యెంపేటి పెంచెలరెడ్డిగారితోవచ్చి సభలో ఒకప్రక్క ఆసీనులై కార్యక్రమం తిలకించుచుండిరి. వీర్ని చూచి భయపడి రైతులెవ్వరూ సభకు రారనే ఉద్దేశంతో నాయుడుగారు సభకు వచ్చిరేగాని- ఇత రంగాదని కొందరంటారు. ఆలా నునమెందుకను కోవాలె, ఇక్కడజరిగిన వృత్తాంతం జమీందారుకు విన్నవించదానికి వచ్చారనే మన మనుకుందాం.

### ప్రారంభం

ఆచార్య రంగాగారిని సభాధ్యక్షులుగా వరించినం తనే వారిని, ఆహ్వానసంఘాధ్యక్షులు కార్తిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారిని, జిల్లా జమీన్ రైతు సంఘాధ్యక్షులు పేరారెడ్డిగారిని, తాలూకా రైతు నాయకులు పెళ్లూరు గోవిందురెడ్డిగారిని పుష్పమాలాలంకృతుల జేసిరి.

హరిజన శాసనసభ్యులు కమతం షణ్ముగంగారు దైవప్రార్థనచేసిరి.

ప్రారంభములో రామానాయుడు 1931 సం॥పు రైతుపుద్యమ కారణాలను, నేటి సభావసర విషయాలనుగూర్చి చెప్పుచూ స్వాతంత్ర్య వ్యభావసిద్ధంగా దాన్య ప్రజలనుండి ఉత్పన్నమగుచున్న దేకాని ఎవరో బైటవారు కల్పించేదికాదనియు, అనేక వత్సరాలుగా బాధలుపడి భరించరాని పరిస్థితులలో బైటకుపొంగిన రైతుల విషాదపరిస్థితులే యీసభకు, యీ ఉద్యమానికి, కారణమనియు, ఎస్టేటువారు క్రమశా రైతులకు పట్టగ్రామములో నూటికి రు 30 వంతున పుల్లరి పెంచుట, పచ్చి ఆకు యెరువు విషయంలో ఉచితముగావున్నదాన్ని బండి 1 కి రు 2 ల సంతున శిరవ విధించుట, అల్లే కర్ర, కంప, కలప విషయంలో రేటు పెంచుట, విపరీతంగా పైర్లు, పంటలు, నాశనంజేస్తున్నా పందులు వగైరా అడవి జంతువులను చంపరాదని నిర్బంధించుట, మొదలైన బాధలతో రైతులు తీరనికష్టాలు అనుభవిస్తున్నారనియు, కావున రైతుల రాయబారాన్ని జమీందారు తిరస్కరించక వారు చెప్పుకొను విషయాలను సానుభూతితోవిని వారిబాధల తొలగించవలసినదనియు యీసభకు వచ్చియున్న జమీందారుద్యోగి రైతు, జమీందారు మధ్య సామరస్యాన్ని కూర్చి మంచి పేరు పొందుట ఉత్తమమనియు వాక్రుచ్చిరి.

### ఆహ్వాన సంఘాధ్యక్షులు

కార్తిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారు తన ఉపన్యాసంలో ప్రస్తుతం ఆ తాలూకాలోగల బాధలను చెప్పిరి.

### ప్రారంభోపన్యాసం

బొమ్మా శేషురెడ్డిగారు సభను ప్రారంభిస్తూ రైతు కష్టసుఖములను విపులీకరిస్తూ జమీందారు రైతుకష్టముల నివర్తించుట అవసరమని చెప్పిరి.

### స్వాగతం

షణ్ముగంగారు తాను రచించిన నవరత్నమాలను శ్రావ్యముగ చదివి రంగాగారికర్పించిరి.

### అధ్యక్షభిభాషణం

తర్వాత అధ్యక్షులు రంగాగారు తమ అధ్యక్షోపన్యాసమును విపులంగా మృదుమధురశైలిలో చేసిరి. (ఈ యుపన్యాసం మరొకమారు ముద్రింపబడును).

### రైతునాయకులు

పిమ్మట రైతునాయకులైన పెలంపాటి కాశవరెడ్డి తమకష్టముల మవస్సుకరుగునట్లుహృదయభేద్యంగా వర్ణించుచూ, రైతుప్రతినిధులు జమీందారువద్దకుమద్రాసుకు వెళ్లగా వారుచెప్పినసమాధానముల వివరించిరి. పెళ్లూరు గోవిందురెడ్డిగారు మాట్లాడుచు కంచెలు, కర్ర, కంప, కలప, ఆకు రేట్లు హెచ్చించి రైతులను పెట్టుచున్న బాధలనుగూర్చిన్నీ, అడవి పందులు, జింకలు పైర్లను నాశనంచేస్తున్న దుర్భర బాధలనుగూర్చిన్నీ, బిలుకపులులు పశువుల, పన్నజీవాల విశేషంగా నష్టపరుస్తున్నవనియు చెప్పిరి.

—తరవ రెండవ పేజీలో.



